

కండువా కప్పి ఆహ్వానిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లోకి

### పల్లా సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ యూత్ నాయకుల చేరికలు

తరిగొప్పుల, నవంబర్ 8 : అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి నివాసంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీకి చెందిన 65మంది గౌడ్స్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు, గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. మండలకేంద్రంలో సొంత ఖర్చులతో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోపా జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, జొన్నగోని శ్రీనివాస్‌గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి పోషయ్యగౌడ్. గోపా మండల అధ్యక్షడు తాళ్లపల్లి రాజేశ్వర్, గోపా డైరెక్టర్లు వంగ రామరాజు, జొన్నగోని కిష్టయ్య, వంగ బీమయ్య, పొగాకుల రవి, మూల రమేశ్, తాళ్లపల్లి రాములు, మాటూరి రామస్వామి, తాళ్లపల్లి అశోక్, కొయ్యడ రాజు, నాగపురి సదానందం, నాగపురి మల్లయ్య, చెప్యాల రాజశేఖర్, కొయ్యడ శ్రీకాంత్, కొయ్యడ చంద్రమౌళి, బైరగోని రాజు, జాగిరి మల్లయ్య, తాళ్లపల్లి మల్లేశం, తీగల వినేశ్, బత్తిని పవన్, తాళ్లపల్లి శేఖర్, తాళ్లపల్లి రాజు, జాగిరి రంజిత్, కొయ్యడ గణేశ్, తాళ్లపల్లి అన్నమయ్య, తాళ్లపల్లి ఉమేశ్ పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులతో ఆత్మహత్య

తరిగొప్పుల, నవంబర్ 8 : భర్త వరకట్న వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా అంథోల్ మండల కేంద్రానికి చెందిన దివిటి అనిత–రాజు పెద్ద కుమార్తె రేణుక(19)కు తరిగొప్పుల మండల శివారులో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అమిరిశెట్టి పరమేశ్వరీసత్తయ్య కుమారుడు రాకేశ్‌తో సోషల్ మీడియా ద్వారా పరిచయం ఏర్పడింది. ఆరు నెలల క్రితం పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రాకేశ్ పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. రేణుక నిలదీయడంతో కట్నం తెస్తేనే పని చేస్తానని వేధింపులకు గురి చేస్తున్నాడు. మనస్థాపానికి గురై అక్టోబర్ 30న గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. రేణుక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్త అమిరిశెట్టి రాకేశ్, తల్లి పరమేశ్వరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

# సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలి

- అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి
- అవినీతి కాంగ్రెస్, మతతత్వ బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలి
- మళ్లీ అధికారంలోకి రాగానే చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు
- బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికిన మహిళలు



చేర్యాలలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, నవంబర్ 8 : తెలంగాణ సమగ్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులను, సీఎం కేసీఆర్‌ను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని జనగామ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. చేర్యాల మున్సిపాలిటీలో బుధవారం 1,2,3,4,5,6,11, 12వార్డులలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీ శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జల్లి సిద్ధయ్య, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డిలతో కలిసి ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఆయా వార్డులలో జరిగిన కార్యక్రమాలలో పల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు ఎంతో కీలకమని, ఢిల్లీ దొరలు తెలంగాణ రాష్ట్ర సీఎంపై కక్ష కట్టి, జట్టు కడుతూ ఏ విధంగానైనా బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రజలు అత్యవసర సమయంలో సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాల్సిన సమయం అసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులతో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. అవినీతి కాంగ్రెస్‌ను, మతతత్వ బీజేపీని ఓడించాలన్నారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి కండ్లముందు కన్పిస్తున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ పాలనలో రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. నూతన మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జనగామ ఎన్నికల ప్రచార సభలో సీఎం కేసీఆర్ చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటించారని తెలిపారు. చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎన్నికల కోడ్ రాకముందే రూ.10కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, వార్డులలో నెలకొన్న సమస్యలను నెల రోజుల్లో తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో పాటు రూ.19కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, రూ.11కోట్లుతో ఆధునిక వసతులతో ప్రభుత్వ దవాఖాన, రూ.5కోట్లతో వెజ్‌నాన్‌వెజ్ భవన నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. దీంతో పాటు శిథిలావస్థలో ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్‌ను రూ.1కోటి20లక్షలతో ఆధునీకరించామన్నారు. జనగామ, సిద్దిపేట జాతీయ రహదారి పనులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రజలకు అన్ని వసతులు కల్పించేందుకు తాను కృషి చేస్తున్నానని తెలిపారు. తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్న ప్రతిపక్ష పార్టీ వ్యక్తులను నేను పట్టించుకోనన్నారు. అభివృద్ధి పనులు చేసే విషయంలో వారు పోటీపడితే బాగుంటుందన్నారు. ప్రచారానికి ముందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మహమ్మాయి దేవాలయం, బ్రహ్మగారి దేవాలయం, మార్కండేయ దేవాలయంతో పాటు వేణుగోపాల స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, జిల్లా గ్రంధాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ తాడెం రంజితాకృష్ణమూర్తి, మంచాల కొండయ్య, శివగారి అంజయ్య, గోనే హరి, జుబేదాఎక్బాల్, పచ్చిమడ్ల సిద్దిరాములు, పచ్చిమడ్ల మానస, రాళ్లబండి పావని, నర్ర ఐలయ్య, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వతాలు, గదరాజు చందు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోతి విజయ్‌రావు, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, వకుళాభరణం నర్సయ్య, కూరపాటి మధు, బుడిగె గురువయ్య, నాగమల్ల శ్రీనివాస్, బూరగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీని నమ్మితే ఆగమే

### జనగామలో 'పల్లా' సతీమణి నీలిమ ప్రచారం

జనగామ, నవంబర్ 8 (నమస్తే తెలంగాణ) : తప్పిపోయి కాంగ్రెస్ చేతికి అధికారం అప్పగిస్తే అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం పాతాళలోకంలో జారిపడుతుందని, బీజేపీని నమ్మినా అదేపరిస్థితి అని జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సతీమణి నీలిమ అన్నారు. బుధవారం రాత్రి జనగామ పట్టణంలో 2, 19, 26, 30 వార్డుల్లో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుదని, బీజేపీ గెలువది, కాంగ్రెస్ లేవదు అని హరీశ్‌రావు అన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. పార్టీలకతీతంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులకు కూడా అందజేస్తున్నామని చెప్పారు. కర్ణాటకలో పింఛన్ రూ.600 ఉంటే తెలంగాణలో రూ.2000 ఉందని, అక్కడ ఎందుకు పింఛన్ ఎక్కువ ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌ను, పల్లాను ఆశీర్వదించాలని అని ఆమె కోరారు. అంతకుముందు రేణుకాఎల్లమ్మ, పోచమ్మ ఆలయాల్లో పూజలు చేశారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు బండ పద్మ, బొట్ల శ్రీనివాస్, వాంకుడోతు అనిత, కర్రె శ్రీనివాస్, నాయకులు బండ యాదగిరిరెడ్డి, తిప్పారపు విజయ్ తదితరులు ఉన్నారు.

# 'పల్లా' గెలుపు కోరుతూ ప్రచారం

### ఇంటింటికీ వెళ్లి జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు

బచ్చన్నపేట, నవంబర్ 8 : జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలువాలని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నాగిరెడ్డిపల్లిలో దుర్గమ్మ పూజలు చేయగా, చిన్నరామన్‌చర్లలో బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రచారం పర్వం ప్రారంభించారు. దాదాపు అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, గులాబీ శ్రేణులు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత పదేళ్లుగా చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అభివృద్ధిని చూసిపల్లాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, ఖలీల్‌ఆజాం, భవానీశశిధర్‌రెడి, స్వామి, రజిత, వెంకట్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, హరిప్రసాద్, శ్రీను, మల్లేశం, భాస్కర్, యాకంరెడ్డి, శ్రీనివాస్, మల్లేశ్‌గౌడ్, నర్సిములు, బాల్‌రెడ్డి, దాసారం శ్రీనివాస్, బాలరాజు, దూడల కనుకయ్యగౌడ్, సందీప్, షాబోద్దీన్, ముశిని రాజుగౌడ్, శ్రీశైలం, అనిల్‌రెడ్డి, చల్లా తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

### సిద్ధులగుట్టలో ముడుపులు..

పల్లా రాజేశ్వర్‌రెడ్డి మెజార్టీతో గెలువాలని, ఇందుకుగాను సిద్ధేశ్వరస్వామి దీవించాలని వేడుకుంటూ బుధవారం జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు చెందిన బీఆర్‌ఎస్ శ్రేణులు స్వామివారికి ముడుపులు కట్టారు. మాజీ ఎంపీపీ బైరగోని యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో సుమారు 50మంది నాయకులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



బచ్చన్నపేట : నాగిరెడ్డిపల్లిలో దుర్గమ్మకు పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

### బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం..

తరిగొప్పుల, నవంబర్ 8 : జనగామ గడ్డపై బీఆర్‌ఎస్ గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు అక్కరాజుపల్లి, అంకుషాపూర్, సోలిపురం, నర్సాపూర్, మార్యాపురం, అబ్దుల్‌నాగారం, వాచ్చాతండా, కొత్తతండా, బొత్తగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజు, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వంగ బీమయ్య గౌడ్, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, భూస యాదయ్య, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యకుడు మల్యాల సుధీర్, ఖాతా టోని పాల్గొన్నారు.

### చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

జనగామ రూరల్, నవంబర్ 8 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని దళితరత్న, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డా.రాజమౌళి సూచించారు. బుధవారం మండలంలోని పెంబర్తి గ్రామంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు బండ్రు సత్తయ్య ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభించారు. కార్యక్రమానికి రాజమౌళి హాజరై మాట్లాడారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, సర్పంచ్ అంబాల ఆంజనేయులుగౌడ్, ఎంపీటీసీ మూల రవిగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్‌రెడ్డి, వీరేందర్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ గోనెల సంపత్, ఆవుల కృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షుడు మాచర్లోజు బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ రజాక్, నాయకులు చిన బోయిన రాజు, మోత్కూరి కిషన్, జహీర్, సాగర్, ఆకుల శ్రవన్, సంకటి ఎల్లయ్య పాల్గొన్నారు.

### పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్మెట, నవంబర్ 8 : పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంతోపాటు బొమ్మకూర్, మల్కపేట గ్రామాల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, సర్పంచులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, బానోత్ రజిత, ఎంపీటీసీలు కల్యాణం మురళి, ముక్కెర యాదమ్మ రామస్వామి, గ్రామ అధ్యక్షులు నక్కల రవి, పండుగ మల్లేశం, కొన్నె చంద్రయ్య, పాతూరి తిరుపతిరెడ్డి, గడపురం శశిరత్, గాదర ప్రభాకర్, కొండ బాలయ్య, బానోత్ కిషన్, రమేష్, పాల్గొన్నారు.



బొమ్మకూర్‌లో ప్రచారం చేస్తున్న శ్రేణులు